
# కోత సమయంలో సంతోషించండి

**పంటను ఇతరులతో పంచుకోవడం ద్వారా బోయజు కోత సమయంపట్ల కృతజ్ఞత తెలియజేశాడు.**



**ప్రార్థన:** "ప్రియమైన దేవా, కోత కాలాన్ని బట్టి మరియు వారు పొందిన అనేక ఆశీర్వాదాలను బట్టి నీకు కృతజ్ఞతలు చెప్పడానికి పిల్లలకు సహాయం చేయి. నీవిచ్చిన ఆశీర్వాదాలను ఇతరులతో పంచుకోవడం ద్వారా బోయజువలె మా కృతజ్ఞతను తెలపుకోవడానికి సహాయంచేయి."


## దేవునికి కృతజ్ఞతలు చెల్లించాలి

ఏ విషయాలను బట్టి వారు దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తారో పిల్లలు పేర్కొనాలి. ఆ దీవెనలనుబట్టి పిల్లలు దేవునికి వందనాలు చెప్తూ ప్రార్థించాలి.

ఒక టీచర్‌గానీ లేదా ఒక బిడ్డగానీ రూతు 2వ అధ్యాయం నుండి కథ చెప్పాలి లేదా చదివి వినిపించాలి. కోత సమయంలో బోయజు రూతు పట్ల ఎంత దయగా ప్రవర్తించాడో ఆ కథ వివరిస్తుంది.

బోయజు తన ఆశీర్వాదాలను ఇతరులతో పంచుకోవడం ద్వారా దేవునికి ఎలా కృతజ్ఞతలు చెల్లించాడో తెలిపే కథను నాటికగా ప్రదర్శించండి. పిల్లలకు బోధించే సమయంలో నాటికను సిద్ధపర్చడానికి సహాయం చేయండి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి. కథలోని ముఖ్యమైన అంశాలు ప్రదర్శిస్తే చాలు.

- అన్ని పాత్రలు ధరించడానికి తగినంతమంది లేకపోతే కథకుడు పాత్రపేరు చెప్పివారి సంభాషణలు చదవాలి.
- నటించేవారు తమ సంభాషణలు పెద్దవిగా ఉంటే నేరుగా బైబిల్ నుండే చదవవచ్చు.
- పెద్దపిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి: బోయజు, రూతు, నయోమి, సేవకుడు, మరియు కథకుడు. రూతు పాత్రధారి ఏరిన ధాన్యం వేసుకోవడానికి ఒకపెద్ద సంచీలాంటి దాన్ని భుజానికి వేసుకోవాలి.



చిన్న పిల్లలు కోతకోసే పనివారి పాత్ర ధరించాలి (చేతిలో కొడవలి ఉంటే మంచిది లేకపోతే అటువంటి ఆకారంతో అట్ట ముక్కలతో కొడవలి తయారు చేసుకోవాలి)

**కథకుడు :** బోయజు అనే రైతు, రూతు అనే విధవరాలికి కోత కాలంతో ఏ విధంగా దయచూపించాడో రూతు గ్రంథం 2వ అధ్యాయం తెలుపుతుంది.

**కోతపనివారు :** కొంత మంది కొడవళ్ళతో పంట కోస్తున్నట్టుగా నటించాలి. మరికొంత మంది పనలు కడుతున్నట్టుగా నటించాలి. వీరిలా చేస్తుండగా రూతు, నయోమి మాట్లాడుకోవాలి.

**రూతు :** కోత పనివారి వైపు చూపిస్తూ "అత్తమ్మా" నేను కూడ వెళ్ళి, ఎవరు నాపై దయచూపిస్తే వారి పొలంలో పరిగె ఏరికొని వస్తాను. (రూతు 2:2)

**నయోమి :** సరే అలాగే వెళ్ళిరా (రూతు కోత కోస్తున్న వారి వెనుక వంగి ధాన్యం ఏరుకొంటున్నట్టు నటించాలి. ధ్యానం తన సంచీలో వేసుకొన్నట్టుగా చేయాలి)

**బోయజు :** సేవకులారా! దేవుడు మీకు తోడై ఉండును గాక!

**సేవకుడు :** దేవుడు నిన్ను దీవించును గాక!

**బోయజు :** ఒక్క నిముషం రూతును గమనించి ఆ తర్వాత ఈ అమ్మాయి ఎవరి బంధువు?

**సేవకుడు :** (2:6–7 నుండి) ఆమె నయోమితోపాటు వచ్చిన మోయాబీయురాలు. ఆమె నా దగ్గరికి వచ్చి "అయ్యా కోతపనివారి వెనక వెళ్ళి పరిగె ఏరుకోడానికి నాకు అనుమతివ్వండి" అని అడిగింది.

**బోయజు :** (2:8–9 నుండి రూతుతో) అమ్మా! నామాట విను! ఇతరుల పొలాలలోనికి వెళ్ళకు నాపని వారితో ఇక్కడే ఉండు. వారు ఎక్కడ కోస్తున్నారో అక్కడికి వెళ్ళి పరిగె ఏరుకొ నిన్ను ముట్టుకోవద్దని నా పని వారికి ఆజ్ఞాపించాను. నీకు దాహమైతే నీటి బానల దగ్గరికి వెళ్ళి నా సేవకులు చేదిపెట్టిన నీరుత్రాగు.



**రూతు :** తలవంచి బోయజుకు నమస్కరించాలి. తర్వాత "నేను పరదేశీయురాలినైనా నీ దృష్టిలో ఎందుకు అనుగ్రహం పొందానో నేనూహించలేకపోతున్నాను." (2:10)

**బోయజు :** నీ భర్త మరణించిన తర్వాత నీవు నీ అత్తకు చేసినదంతా నాకు తెలిసింది. నీవు నీ తల్లిదండ్రులను, బంధువులను, నీ జన్మస్థలాన్ని వదిలి నీవింతకు ముందెన్నడూ చూడని ప్రజల దగ్గరికి ఎలా వచ్చావో చూశాను. విందు దేవుడు నీకు తగిన బహుమానమిచ్చును గాక. నీవు ఎవరి రెక్కల క్రింద ఆశ్రయం పొందడానికి వచ్చావో ఆ ఇశ్రాయేలు దేవుడు నీకు ప్రతిఫలం దయచేయును గాక. (2:11–12)

**రూతు :** (2:13 నుండి) అయ్యా నేను నీ సేవకురాలిని కాకపోయినా నీవు నాతో దయగా మాట్లాడి నన్ను ఆదరించావు. నీ దృష్టిలో నేను అనుగ్రహం పొందాను.

**బోయజు :**(2:14 నుండి) "ఇలా రా! నీ రొట్టె చిరకాలోముంచి తిను."

**కథకుడు :** (2:14–15 నుండి) "కాబట్టి ఆమె కోతపనివారివద్ద కూర్చున్నది అతడు ఆమెకు పేలాలు ఇస్తే, ఆమె తిని తృప్తి పొందింది కొన్ని మిగిల్చింది."

**బోయజు :** (2:15–16 నుండి) "తన సేవకుల దగ్గరికి వెళ్ళి ఆమెను పనల మధ్య ఏరుకోనివ్వండి ఆమెను అవమానించొద్దు. అంతేకాదు ఆమెకు ఎక్కువ ధాన్యం దొరికేటట్టు మీరే కొంత ధాన్యం పనలలో వదిలేయండి ఆమెను గద్దించవద్దు."

**కథకుడు :** (2:17–18 నుండి) "కాబట్టి రూతు పొలంలో సాయంత్రంకాగా ధాన్యం ఏరుకొని, దుల్లగొట్టితే దాదాపుగా ఒక తూమెడు యవలు లభించాయి. ఆమె వాటినెత్తుకొని ఊర్లోకి వెళ్ళింది. ఆమె అత్తకు ఆ ధాన్యం చూపించింది."

**నయోమి :** (2:19–20 నుండి) "ఈ రోజు నీవు ఎవరి పొలంలోకి వెళ్ళావు? ఎక్కడ పని చేశావు? నిన్ను ఆదరించినవాడు దీవించబడును గాక! బ్రతికిన వారికి చచ్చిన వారికి కూడ మేలు చేయడం మానని అతనికి దేవుని ఆశీర్వాదాలు మెండుగా లభించునుగాక!"

**కథకుడు :** సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పి ఆ తర్వాత ఇలా వివరించాలి. "బోయజు రూతును పెళ్ళి చేసుకొన్నాడు. వారి కుమారుడైన ఓబేదు యెష్షయికి జన్మనిచ్చాడు. యెష్షయి దావీదు మహారాజుకు తండ్రి. ఇశ్రాయేలు రాజులందరిలో దావీదు అతిగొప్పవాడు. క్రీస్తు తర్వాత బైబిల్‌లో ఎక్కువగా ప్రస్తావించబడిన వ్యక్తి దావీదు. యేసు ప్రభువు కూడ బోయజు మరియు రూతు సంతానంలో నుండి వచ్చిన వాడే.



**పటం :** పిల్లలు ఒక ధాన్యపుపన పటంగానీ లేదా కొడవలి పటం గానీ గీయాలి. వారు ఆ పటాలను పెద్దలకు చూపించి, కోత సమయాన్ని బట్టి మరియు ఇతర ఆశీర్వాదాలను బట్టి మనం దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తామని వివరించాలి.

**కంఠత వాక్యం :** రూతు 2:12 అందరూ కంఠస్థం చేయాలి.

ఇద్దరు పిల్లలు యెషయా 9:3 మరియు 2 కొరింథీ. 9:11 కంఠతా చెప్పాలి.

దేవుడిచ్చే ఆశీర్వాదాలను బట్టి ఆయనకు కృతజ్ఞతావందనాలు చెల్లిస్తున్న ప్రజలను గూర్చి వివరిస్తూ పెద్దపిల్లలు ఒక పాటను, లేదా పద్యాన్ని లేదా చిన్న నాటికను వ్రాయాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net